# ప్రజాదర్బార్ కార్యక్రమాలలో వచ్చిన ఫిర్యాదులపై ఎన్ని ఫిర్యాదులను పరిష్కరించారు శాసనసభ్యులు వారు ?

**ప్రశ్నించిన-ప్రజాపక్షనేత మెహర్ బాబా**

**తంగేళ్ల బీడు ప్రజా ప్రభుత్వ స్థలంలో అక్రమ గుడి నిర్మాణము!**

**మిగిలిన స్థలం ప్రైవేటు వాహన దారుల కు అడ్డాగా మారిన వైనం!**

**ఇకనైనా స్పందించి ప్రజలకు ఉపయోగకరాన్ని కల్పించండి!**

**ప్రతిపక్ష - ప్రజాపక్షనేత మెహర్ బాబా!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ**





**తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.8**

తిరువూరు నియోజవర్గంలో మీరు మొట్టమొదటిగా నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రతిపక్ష ప్రజాపక్షనేతగా 3.సమస్యలు మీ వద్దకు తెచ్చాను గుర్తుందా శాసనసభ్యులు వారు? 1) మొదటిది-టిడ్కో గృహాలు మీ పరిపాలన లో కట్టిన ఈ గృహాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు నేటి కి కూడా ఇవ్వలేదు మీ ప్రభుత్వం వచ్చింది ఇప్పుడైనా వీటిపై స్పందించి నిరుపేదలకు గూడు నీడ కల్పించమని కోరాను 2) దిగా-తిరువూరు నగర పంచాయతీలో తంగేళ్ల బీడు ప్రాంత ప్రజల అవసరతల కోసం గతంలో ప్రభుత్వాలు కేటాయించిన సుమారుగా 12.సెంట్లు భూమిని మీ తెలుగుదేశం పార్టీ నాయకులు కొందరు కొంత స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా గణేశుని గుడి కట్టుకున్నారు అని. మిగిలిన ఆ స్థలాన్ని వృధాగా ఉంచారు దానిపై తక్షణమే స్పందించి ఆ స్థలములో ఆ ఏరియాకు సంబంధించి ప్రజల కుటుంబాల పిల్లలకు పనికొచ్చే విధంగా ఎల్కేజీ నుండి 5.వ తరగతి వరకు ఎలిమెంటరీ స్కూల్ నిర్మించాలని అదేవిధంగా ఆ తంగేళ్ల బీడు ప్రజలకు అవసరం కోసం పనికొచ్చే,మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ బిఆర్ అంబేద్కర్ పేరుతో కమ్యూనిటీ హాలు నిర్మించాలని మొట్టమొదటిగా మీరు నిర్వహించిన ప్రజాదర్బార్లో వినతి ఫిర్యాదును పెట్టి ఉన్నాను అదేవిధం3)దిగా- తంగిళ్ళ బీడులు ఎన్నో అరాచకాయలతో ఎంతోమంది ప్రాణాలు తీసి ఒక సామాజికవేత,జర్నలిస్టులైన నాపై కూడా దాడి చేసింది ఆమెపై పిడియక్టు విధించాలని అదేవిధంగా ఆ రౌడీ షీటర్ కు సహకరిస్తున్న పోలీస్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని వాడిని సస్పెండ్ చేయాలని కోరితే.ఈ మూడిట్లో ఏ ఒక్క సమస్య కు అయినా పరిష్కారం చూపారా శాసనసభ్యులు సమాధానం చెప్పాలని ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా ప్రశ్నించారు.

ఆరోజు ఈ రౌడీషీటర్,బ్లాక్ మెయిలర్,హానీ ట్రాపర్ పై,మీరు పీడీ యాక్ట్ విధించడానికి చర్యలు తీసుకుంటే మొన్న తిరువూరు నగర పంచాయతీ తంగిళ్ళ బీడులో ఆగత్యం జరిగిండేది కాదని మీకు గుర్తు చేస్తున్న. ఇదే కాదు నేటికి జరిగిన ప్రజా దర్బార్లలో ఎన్ని సమస్యలకు మీరు పరిష్కారం చూపించారు సమాధానం చెప్పాలి! గంపలగూడెం మండలం కనుమూరు గ్రామంలో ఒక మహిళకి భూ వివాదం విషయంలో జరిగిన విషయాన్ని ప్రజా దర్బార్లో మీ దృష్టికి తీసుకువస్తే నేటి కూడా పరిష్కారం లభించని సందర్భం లేకపోలేదు.అదేవిధంగా నిన్న తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం పెట్టి ఉన్నారు 35.అంశాలపై చర్చించారని చెప్పారు. ఈ 35.అంశాల్లో తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు స్టాపు చాలా కొరతగా ఉన్నది గత సంవత్సరం క్రితం నుంచి కూడా మీకు కూడా చాలా సార్లు చెప్పి ఉన్నాను మీ దృష్టికి తీసుకువచ్చి ఉన్నాను అయినా మీరు పెడచెవిని పెట్టి ఈరోజు ఫోటోలు కోసం ఫోకస్ పెట్టి మీటింగులు పెట్టారు. మీకు చేతనైతే వైద్యుల స్టాప్ ను పెంచి అదేవిధంగా సొంతగా ఆసుపత్రులు ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ వైద్యులు ఆ ఆసుపత్రి నందు విధులు నిర్వహించకుండా స్వస్తి చెప్పి వారి స్థానాల్లో పర్మనెంట్ గా వైద్యులను నిర్వహించి. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మీకు తెలుపుతున్న అని ప్రజాపక్షనేత మెహర్ బాబా తెలిపారు. తిరువూరులో మీరు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని కూడా అందరికీ తెలుసు మాలాంటి వార్తలు పెట్టే జర్నలిస్టులకు,సామాజిక వేతలకు కూడా మీ దగ్గరకొస్తే గంటల గంటల కూర్చోవడం బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ వార్తపై స్పందించి పై తెలిఎనఈ విషయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని తిరువూరు నియోజవర్గ ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా కోరారు.

# హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ 15.వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రం అందజేత



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.8**

హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ 15.వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 8.వ తేదీన సాయిరాఘవ ఎస్టేట్లోని షాది ఖానాలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి,ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా కు ఆయన కార్యాలయంలో. హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఌ సమైక్య ప్రెస్ క్లబ్ వేతలు.అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, ఉపాధ్యక్షులు మర్సకట్ల దిలీప్ కుమార్,సెక్రటరీ షేక్ అహ్మద్ గౌరవ సలహాదారులు కోలా సునీల్ బాబు,మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించారు.

# ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**- సత్తా చాటిన కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు**




**మన మహతి న్యూస్ కొత్తగూడెం** హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఈ నెల 2, 3 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కొత్తగూడెం జట్టు అద్భుత ప్రతిభ కనబరిచింది. బాలుర బ్యాడ్మింటన్ డబుల్స్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్, డిస్క్ త్రోల్లో మొదటి స్థానాలు సాధించగా, బాలికల టేబుల్ టెన్నిస్, బాలుర 4ఐ400 మీటర్ల రిలేలో తృతీయ స్థానాలు దక్కించుకుంది. బాలుర ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కూడా కైవసం చేసుకుంది. విజేతలైన విద్యార్థులను, పీడీ కృష్ణారావు, ఎలక్ట్రికల్ హెచ్‌ఓడీ తారాసింగ్, లెక్చరర్లు స్వప్న, కృష్ణ, ధరణి, స్టాఫ్ సభ్యులు సందీప్, కౌసల్యను ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అభినందించి సన్మానించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కళాశాలకు కీర్తి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ఆర్‌సీపీ నేతలు

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ ఇబ్రహీంపట్నం న్యూస్:ఫిబ్రవరి.8**

ఇబ్రహీంపట్నంలో తెగబడిన టీడీపీ గూండాలు పెట్రోలు బాంబుతో ధవసం చేసిన జోగి రమేష్ ఇంటిని పరిశీలించిన శాసన మండలి విపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ,మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు,ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్ కుమార్,కుంభా రవిబాబు.అధైర్యపడొద్దని మేమంతా అండగా ఉంటామని జోగి రమేశ్ కుటుంబానికి నేతల భరోసా ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూజోగి రమేష్ అన్న మాటల్లో తప్పేమిటని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. చిప్పు లేని వారు మాత్రమే ఇలాంటి పనులు చేస్తారని అన్నారు. ఇళ్లమీద పడి దాడులు చేయడం ఏంటని బొత్స సత్యనారాయణ నిలదీశారు. దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి దాడులు చేయించుకున్న వారిపై నాన్ బెయిల్ బుల్ కేసులు పెడతారా? అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలసులు,గూండాలు కలసి దాడులు చేస్తారా ? అని



ప్రశ్నించారుముందు రోజు అంబటి రాంబాబు ఇంటి మీద దాడి చేసి,మరుసటి రోజు జోగి రమేష్ ఇంటిపై దాడి చేయడం ఎంత వరకూ కరెక్ట్ అని అన్నారు. ఇంటిపై దాడి చేస్తే ఏ కేసులు పెట్టాలి ? ఏ సెక్షన్లు పెట్టాలి ? అలాగే జనసమీకరణ చేస్తే నాన్ బెయిల్ బుల్ కేసులు పెడతారా? ఇలాంటిది ఎక్కడైనా



చూశామా? అని బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. పోలీసులు కూటమి గూండాలకు ఎస్కార్టుగా వస్తున్నారా?అంటూ ఫైర్ అయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రోజూ పాలిచ్చే ఆవుని కాపాడుకోండి: జగ్గారెడ్డి

**- సంగారెడ్డి అభివృద్ధికి రూ.300 కోట్లు తీసుకువస్తానని హామీ -**

**- 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు.**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 07,మన మహతి న్యూస్**

:సంగారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి రూ.300 కోట్లు తీసుకువస్తానని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రతి వార్డుకు రూ.8 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సుమారు 15 వేల మంది పట్టణ ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి సభలో జగ్గారెడ్డి మాట్లాడారు.

తాను ఎమ్మెల్యేగా లేకపోయినా ప్రజల పనులు చేయిస్తున్నానని, భవిష్యత్తులో కూడా అదే విధంగా కొనసాగిస్తానన్నారు. గతంలో 5500 మందికి ఇంటి స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చామని గుర్తుచేసిన ఆయన, స్థలాలు లేని వారికి 80 గజాల చొప్పున ఇళ్లు ఇప్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడినట్లు చెప్పారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. బస్సుల్లో అధికంగా మహిళలు ప్రయాణించడం వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రతిపక్షాలు దీన్ని కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి కొంత కఠినంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం మెల్లమెల్లగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డులన్నింటిలో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపిస్తే అన్ని అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూస్తానన్నారు. "జగ్గారెడ్డి మాటంటే మాటే... అన్ని వార్డులు గెలిస్తే భారీ నిధులు తీసుకువస్తా" అని అన్నారు.తన భార్య నిర్మల సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు వెల్లడించిన ఆయన, తాను తెలంగాణ మొత్తం పర్యటిస్తానన్నారు. "మీకు రోజూ పాలిచ్చే ఆవు కావాలా...





ఐదేళ్లకోసారి పాలిచ్చే ఆవు కావాలా అన్నది మీరే నిర్ణయించాలి" అంటూ ఓటర్లను కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపించి తనతో పనులు చేయమంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సదాశివపేటలో ఒక మహిళకు లక్ష రూపాయల సహాయం చేసినందుకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. "నేను రోజూ పాలిచ్చే ఆవుని కాబట్టి ప్రజల కోసం ఎప్పుడూ పనిచేస్తాను" అని జగ్గారెడ్డి అన్నారు.

# దాతల సహకారంతో అంగన్వాడి భవనం ప్రారంభం

**కొంగర పురుషోత్తం రావు, రామచంద్రరావు, కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారం**

**చేతన ఫౌండేషన్ సహకారంతో నిరుపేద గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు**

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**









లక్ష్మీదేవిపల్లి మండలం బాబోజి తండ గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలో కొంగర పురుషోత్తం రావు, రామచంద్రరావు కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ.1.50 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి కేంద్రం నిర్మించారు. అలాగే మునియా తండా, సూర్య తండా అంగన్వాడి కేంద్రాలను రూ.1 లక్ష వ్యయంతో పునర్నిర్మించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా చేతన ఫౌండేషన్ సహకారంతో నిరుపేద గిరిజన మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెలినా, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, పాల్వంచ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, చేతన ఫౌండేషన్ సభ్యుడు దొడ్డ సీతారామయ్య, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి, సెక్టర్ సూపర్వైజర్ శారద, సర్పంచ్ హాతి రాం, ఉపసర్పంచ్ చందురాణి, ఉపాధ్యాయులు పద్మావతి, రాణి, అంగన్వాడి టీచర్, గ్రామ పెద్దలు సారయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల విద్య, మహిళల ఉపాధి, గిరిజన అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరసమ్మ ప్రసాద్

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ప్రసాద్**





**సంగారెడ్డి, ఫిబ్రవరి 7, మన మహతి న్యూస్.**
సంగారెడ్డి పట్టణంలోని 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ వార్డులో ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. వార్డులో ఏ సమస్యలు ఉన్న డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, సంక్షేమ పథకాలు అందరికి అందె విదంగా కృషి చేస్తానని ఓటర్లకు చెప్పుతూ చేయి గుర్తుకు ఓటు వెయ్యాలని ఇంటింటికి తిరుగుతూ వర్ష ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల సంధర్బంగా ముఖ్యమంతి రేవంత్ రెడ్డి, సహాయ సహకారాలతో, నిర్మల జగ్గారెడ్డి, జగ్గారెడ్డి సహకారంతో మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించండి మన వార్డు అభివృద్ధికి 8 కోట్ల నిధులు ఇస్తానని జగ్గారెడ్డి మాట ఇవ్వడం జరిగింది. ఆ నిధులతో మన వార్డు పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతాను అని మాట ఇస్తున్నాను. మన వార్డు అభివృద్ధి కోసం ప్రధాన పనులు చేస్తానని హామీ ఇచ్చారు. మన వార్డుకి సంబందించిన కమ్యూనిటీ హాల్స్ డ్రాక్వా భవనాలు, రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, డ్రైనేజి వ్యవస్థ మెరుగుదల, త్రాగునీటి సౌకర్యం ప్రతి ఇంటికి, వీధి దీపాల ఏర్పాట్లు, అన్ని మౌలిక సదూపాయాల పూర్తి అభివృద్ధి వార్డులో ఉన్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇంటి స్థలంలేని పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కల్పిస్తాం గతంలో ఇండ్లు పట్టాలు ఇచ్చిన వారందరికీ త్వరలో మన వార్డు లో ఉన్న వారికి ఆ స్థలం పొజిషన్ చూపిస్తాను అని జగ్గారెడ్డి మాట ఇచ్చారు.. మాటలు కాదు... పని చేసి చూపించేసాయకత్వం లక్ష్యం.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ రెవెన్యూ అధికారులతో సర్వే



**మన మహతి న్యూస్ భద్రాచలం** భద్రాచలం పట్టణంలో త్వరలో ప్రారంభించబోయే గిరి మాల్ట్ కొరకు జిసిసి గిరి బజార్ పరిధిలోని ఉన్న ఖాళీ స్థలం ఆక్రమణకు గురి అవ్వడంతో ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో సర్వే చేయించడం జరిగిందని డిఎంజిసిసి సమ్మయ్య అన్నారు. శనివారం నాడు గిరి బజార్ పక్కన గల 121/15 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవ్వడంతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు మరియు భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సూచనల మేరకు రెవెన్యూ కు సంబంధించిన సర్వేయర్లతో జిసిసి అధికారుల సమక్షంలో సర్వే చేయించడం జరిగిందని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ సర్వేయర్లు పూర్తిస్థాయిలో సర్వే చేసి సోమవారం నాటికి దానికి సంబంధించిన రిపోర్టు ఐటిడిఏ అధికారులకు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సర్వేయర్ సంజీవరావు, వీఆర్వో భాను ప్రకాష్, జిసిసి మేనేజర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ కొత్తూరు విద్యార్థులకు చేతన ఫౌండేషన్ స్కూల్ బ్యాగుల పంపిణీ



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం ఎంపీపీఎస్ కొత్తూరు పాఠశాలలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లక్ష్మీదేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి పి. కృష్ణయ్య, సమగ్ర శిశు అభివృద్ధి పథకం ప్రాజెక్టు అధికారి, బావోజితండా గ్రామపంచాయతీ సర్పంచ్ హాతిరామ్, ఉపసర్పంచ్ చందు రాణి పాల్గొన్నారు. చేతన ఫౌండేషన్ ప్రతినిధులు, కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయురాలు రాణి మరియు ఇతర ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

# ఛలో "సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరీస్తూ రాష్ట్రంలో మొట్టమొదటి "ప్రారంభ మహా భోగ్ భండారో" కార్యక్రమం...



**ఖమ్మం జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి:-**
లంబాడీల ఐక్య వేదిక లైవ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ పిలుపు
ప్రతీ సంవత్సరం లాగే జాతి పవిత్రతను చాటి చెప్పటానికి ఫిబ్రవరి 15 కి "ఒక వారం ముందు" నుండి శ్రీ సేవాలాల్ మహారాజ్ స్మరణ చేస్తూ "ఒక వారం రోజులు" పాటు ముందు నుండి మాంసం , మందు, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉంటూ శరీర పవిత్రతను కాపాడుతూ జాతిలో భక్తీ భావనను పెంపొందిస్తూ వివిధ జిల్లాల వేదికగా మొదలయ్యే ఈ గొప్ప మహా కార్యక్రమం ఈ సంవత్సరం ఖమ్మం జిల్లా నుండి మొదలవుతున్న కారణంగా జరగబోయే ఈ 287 వ జయంతి ప్రారంభ ఉత్సవాలను అందరూ కలిసి వచ్చి ఐక్యత చాటి జయప్రదము చేసి భగవంతుని ఆశీస్సులు పొందాలని డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ప్రజలందరికీ మనవి తెలియజేస్తూ
తేదీ 08/02/2026ఆదివారం, ఉద 10:30
స్థలం: భవాని ఘడ్ ప్రాంగణం.
రఘునాథ పాలెం (మ).
ఖమ్మం హైవే, రైతు వేదిక ప్రక్కన.
ఈ మహా భోగ్ భండారో పవిత్రతను పాటించే జాతి సాధువులు, సంతులు, భావోజీలు, భగత్ ల చేతితో మొట్టమొదటి ప్రారంభం జరుగును.ఇట్లు/సదర్ లాల్ బానోట్ లైవ్ ఐక్య వేదిక...

# జై భీమ్ సేవా దళం(భారత్) ఆధ్వర్యంలోఘనముగా రమాబాయి అంబేద్కర్ జయంతి



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.8** తిరువూరు జై భీమ్ సేవాదళం (భారత్)ఆధ్వర్యంలో ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయం నందు ఘనముగా రమాబాయి అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా.రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జై భీమ్ సేవా దళం(భారత్)రాష్ట్ర మహిళా అధ్య క్షురాలు భ్రమరాంబ. సామాజికవేత ముక్ ప్రజా గళం న్యూస్ ఛానల్ చైర్మన్ మెహర్ బాబా వా౯ం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటంలో ఆయన ఆశయాలకు బలమైన స్తంభముగా నిలిచిన జీవిత భాగస్వామి గా నిలిచారని కొనియాడారు. రమాబాయి అంబేద్కర్ వారికి ఇవే మా హృదయపూర్వక ఘన నివాళులు అని ఈ సందర్భంగా నివాళులర్పించిన భ్రమరాంబ మెహర్ బాబా,

# ఇక ఇంటి నుంచే 'యూరియా' బుకింగ్: సరికొత్త 'ఫర్టిలైజర్ యాప్' సిద్ధం

**- జిల్లాలో రేపటి (ఫిబ్రవరి 8) నుంచే అమల్లోకి..**
**- విడతల వారీగా యూరియా పంపిణీ: జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ**

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ ఫిబ్రవరి 7 (ప్రతినిధి):**
రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం వినూత్నంగా లి'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'లిను అందుబాటులోకి తెచ్చింది. ఇకపై రైతులు షాపుల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా, తమ ఇంటి నుంచే మొబైల్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ సరికొత్త విధానం ఈ నెల 8వ తేదీ (ఆదివారం) నుండి అమల్లోకి రానుంది.
బుకింగ్ చేసుకునే విధానం: డౌన్లోడ్ ఒ లాగిన్: రైతులు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని, తమ మొబైల్ నంబర్ ద్వారా సులభంగా లాగిన్ అవ్వవచ్చు. స్టాక్ తనిఖీ: జిల్లాలోని ఏ రిటైలర్ వద్ద ఎంత స్టాక్ ఉందో రైతులు ఎప్పటికప్పుడు యాప్‌లోనే తనిఖీ చేసుకోవచ్చు. ఓటిపి భద్రత: పట్టా పాస్ బుక్ తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి ద్వారా మాత్రమే బుకింగ్ సురక్షితంగా పూర్తవుతుంది.
ముఖ్య నిబంధనలు: అర్హులు: పట్టా భూ యజమానులు, పట్టాదారులు, నాన్-పట్టా రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. భూ విస్తీర్ణం - బ్యాగుల సంఖ్య: సాగు విస్తీర్ణం ఆధారంగా ఆటోమేటిక్‌గా బ్యాగుల సంఖ్య నిర్ణయించబడుతుంది. విడతల వారీగా : ఎరువుల కొరత లేకుండా భూమి పరిమాణాన్ని బట్టి పంపిణీ చేస్తారు. 1 ఎకరం వరకు: ఒకేసారి. 1 నుండి 20 ఎకరాల పైబడిన వారికి: 2 నుండి 4 విడతల్లో (ప్రతి విడత మధ్య 15 రోజుల వ్యవధి) పంపిణీ చేయబడుతుంది.గడువు: ఒక్కసారి బుక్ చేసిన తర్వాత కేవలం 24 గంటలు మాత్రమే బుకింగ్ ఐడి యాక్టివ్‌గా ఉంటుంది. ఆ లోపు స్టాక్ తీసుకోకపోతే బుకింగ్ ఆటోమేటిక్‌గా రద్దవుతుంది.జిల్లాలోని ఏ రిటైలర్ వద్దనైనా లేదా పిఏసిఎస్ కేంద్రాల వద్దనైనా బుక్ చేసుకున్న యూరియాను పొందే సౌలభ్యం ఉందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రకళ కోరారు.
ముఖ్య గమనిక: యాప్‌లో ఒకసారి భూమి విస్తీర్ణం నమోదు చేస్తే మార్పులు చేయడం వీలుకాదని అధికారులు హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు

**-- జిల్లా కలెక్టర్ మను చౌదరి**




**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ ఫిబ్రవరి 7:**
తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు--2026 కు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున, సోమవారం (తేది: 09-02-2026) నిర్వహించాల్సిన "ప్రజావాణి" కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని అధికారులు ఎన్నికల విధుల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున, ప్రజావాణి కార్యక్రమాన్ని ఈసారి నిర్వహించలేకపోతున్నామని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు

